ప్రజాశక్తి

బుధవారం 2 ఆగస్టు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

పిఎసిఎస్ త్రిసభ్య కమిటీల పదవీకాలం

మరోసారి పొడిగింపు

4 సంఘాలకు కొత్త కమిటీలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్) పదవీకాలాన్ని మళ్లీ పొడిగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పిఎసిఎస్‌లకు గతంలో ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యుల పదవీ కాలం ఆదివారంతో ముగిసింది. దీంతో మరో ఆరునెలలపాటు అంటే వచ్చే ఏడాది జనవరి 30వ తేదీ వరకు వీటిని పొడిగిస్తూ జీవో జారీ చేసింది. అయితే నాలుగు సహకార సంఘాలకు స్థానిక ప్రజా ప్రతినిధుల సూచన మేరకు త్రిసభ్య కమిటీ సభ్యులను మార్పు చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 425 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలుంటే విభజిత కృష్ణాజిల్లాలో 213 ఉన్నాయి. ఈ సంఘాల ఎన్నికలు 2013 జనవరిలో జరిగాయి. వీటి పదవీకాలం 2018 జనవరి ముగిసింది. అయితే అప్పటి టిడిపి ప్రభుత్వం సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా వాటి పదవీకాలం మూడుసార్లు పొడిగించింది. వైసిపి అధికారంలోకి వచ్చినా ఎన్నికలు నిర్వహించలేదు. సహకార సంఘాల పాలకవర్గాల్లో అత్యధిక శాతం మంది టిడిపి వారే ఉండడంతో, వాటిని రద్దుచేసి 2019 ఆగస్టులో ముగ్గురు సభ్యులతో త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేసింది. స్థానిక శాసనసభ్యుల సూచనల మేరకు సభ్యులను ప్రభుత్వం నియమించింది. ముగ్గురిలో ఒకరు సహకార సంఘానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. వీటి పదవీ కాలం ఎన్నికలు జరిగే వరకు లేక ఆరు నెలలపాటు ఉండేలా ప్రభుత్వ ఉత్తర్వులు గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే 2020 ఫిబ్రవరిలో వాటిని పదవీకాలం కూడా ముగియడంతో ప్రతి ఆరు నెలలకు పెంచుకుంటూ ఉత్తర్వులు జారీ చేస్తోంది. ఈ ఏడాది జూలై నెలాఖరుతో పదవీకాలం ముగియడంతో తాజాగా మళ్లీ ఆరు నెలలపాటు అంటే 2024 జనవరి 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే స్థానిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కొన్ని పాలకవర్గాలను మార్పులు చేశారు.

నాలుగు పిఎసిఎస్‌లకు కొత్త కమిటీలు

గూడూరుమండలం రామన్నపేట పిఎసిఎస్ అధ్యక్షుడిగా మురాల వెంకటప్పయ్య, సభ్యులుగా మురాల పార్వతి, మురాల శ్రీనివాసరావును నియమించింది. జక్కంచెర్ల పిఎసిఎస్ అధ్యక్షుడిగా ఏవికె సుబ్రహ్మణ్యేశ్వర రావును, సభ్యులుగా ఎస్.ఎం. హేమలత, మస్తాని, తలకటూరు పిఎసిఎస్ అధ్యక్షుడిగా గల్లా నాంచారయ్య, సభ్యులుగా పి.చిరంజీవి, కనకపర్తి శ్రీనివాసరావు, శేరీ లక్ష్మీపురం పిఎసిఎస్ అధ్యక్షులుగా రావి నరసింహాస్వామి, సభ్యులుగా పులగం వెంకట ముత్యం, ఎన్.జయమ్మను ప్రభుత్వం నియమించింది.

అంపశయ్యపై డైట్

- పాఠశాలల విలీనం, రేషనలైజేషన్‌తో భర్తీకాని సీట్లు
- డిఎడ్ నోటిఫికేషన్ల విడుదలలోనూ నిర్లక్ష్యం

అంగలూరు కళాశాల

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

విద్యా రంగంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అవలంబించిన విధానాలు జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. టీ సెట్ నోటిఫికేషన్లలో నిర్లక్ష్యం, మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో, రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులను కుదించడం తదితర కారణాలతో విద్యార్థులకు డైట్ శిక్షణపై ఆసక్తి సన్నగిల్లింది. దీంతో డైట్ సంస్థలు క్రమేణా ఆదరణ కోల్పోతున్నాయి. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరులోని డైట్ సంస్థ 2023-25 బ్యాచ్ ప్రవేశాలకు జూలై 17 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన డిఎడ్ కౌన్సెలింగ్‌లో సగం సీట్లు కూడా భర్తీ కాకపోవడమే దీనికి ఓ ఉదాహరణగా నిలుస్తోంది. ఉమ్మడి కృష్ణాజిల్లాకు సంబంధించి గుడ్లవల్లేరు మండలం అంగలూరులోని ప్రభుత్వ డైట్ కళాశాలలో 100 సీట్లకుగాను 45, విస్సన్నపేటలోని ఓ ప్రైవేటు శిక్షణా సంస్థలో 100 సీట్లకుగాను కేవలం నాలుగు సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. సీట్ల భర్తీకి మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆయా సంస్థల అధికారులు చెబుతున్నారు. డిఎస్‌సి నిర్వహించి టీచర్ పోస్టులే భర్తీ చేయని పరిస్థితుల్లో డైట్ సీట్లు భర్తీ కావడం సందేహంగా మారింది.

టెట్ నిర్వహణపైనా నిర్లక్ష్యం!

ఇంటర్లో 55 శాతానికిపైగా మార్కులు సాధించిన ఒసిలు, 45 శాతానికిపైగా మార్కులు సాధించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు డైట్లో ప్రవేశాలకు అర్హులుగా ఉన్నారు. డైట్‌లో శిక్షణ పూర్తయిన తర్వాత సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జిటి)లుగా నియమకానికి ప్రభుత్వం టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు కొద్ది రోజులు ముందుగా అప్పటి ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను, రాష్ట్ర పునర్విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం రద్దు చేసింది. గత సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్ది రోజులు ముందు మరోసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ రద్దు చేసింది. ప్రతి ఏడాది నిర్వహించాల్సిన టెట్ పరీక్షలను నాలుగేళ్లలో ఒకసారి మాత్రమే ప్రభుత్వం నిర్వహించింది.

తరగతుల విలీన ప్రభావం

ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో మాత్రమే ఎస్‌జిటిలు విద్యాబోధన చేయాల్సి ఉంది. అయితే మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం, ఉపాధ్యాయుల రేషనలైజేషన్‌తో ఉమ్మడి కృష్ణాజిల్లాలో 900కుపైగా పోస్టులు మిగులు కనిపిస్తున్నాయి. దీంతో ఎస్‌జిటి నియామకాల ప్రక్రియపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే విద్యార్థులు కూడా డైట్ శిక్షణకు ఆసక్తి చూపడం లేదు. ఈనేపథ్యంలోనే ఒకప్పుడు ఎంతో ప్రసిద్ధి చెందిన గుడ్లవల్లేరు మండలం అంగలూరు డైట్ శిక్షణా సంస్థలో సైతం సీట్లు భర్తీకాలేదని తెలిసింది.

త్వరలో మరోసారి ఇంటర్వ్యూలు

లక్ష్మీనారాయణ, డైట్ ప్రిన్సిపాల్, అంగలూరు

అంగలూరు డైట్లో 100 సీట్లు ఉన్నాయి. 45 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. మిగిలిన సీట్ల భర్తీకి త్వరలోనే మరోసారి ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం.

విద్యుత్ షాక్‌కు గురై తల్లీకూతుళ్లు మృతి

ప్రజాశక్తి - బంటుమిల్లి : కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం జానకిరాంపురం బిసి కాలనీలో మంగళవారం విద్యుత్ షాక్‌కు గురై తల్లీకూమార్తె మరణించారు. ఆ గ్రామానికి చెందిన వల్లభు అనూష (23), ఆమె కుమార్తె వల్లభ దన్విక (ఏడాది వయసు) ఇంట్లో వాటర్ హీటర్‌ను స్విచ్ ఆఫ్ చేయకుండా ఆకస్మాత్తుగా పట్టుకోవడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించారు. ఆమె భర్త శివ తాపీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తాపీ పనికి వెళ్లిన ఆయన సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వెంటనే ఒక బైక్‌పై భార్యను, మరో బైక్‌పై చిన్నారిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంతో జానకిరామపురంలో విషాదఛాయలు అలుము కున్నాయి. విఆర్‌ఒ పంచనామా నిర్వహిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిస్నీలాండ్ స్థలంలో కబేళా ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి : టిపిఎ

ప్రజాశక్తి - విజయవాడ : సింగ్‌నగర్‌లోని డిస్నీలాండ్ స్థలంలో ఆధునిక కబేళా నిర్మించాలన్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎం.వి. ఆంజనేయులు తెలిపారు. విఎంసి కౌన్సిల్ ఆమోదానికి పెట్టిన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కస్తూరిబాయిపేట రెడ్‌సర్కిల్ వద్ద ఉన్న బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిస్నీ లాండ్ స్థలం సమీపంలో నివాస ప్రాంతాలున్నాయన్నారు. వాంబేకాలనీ, సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇటీవల వరకు చెత్త డంపింగ్ యార్డుతో నానా యాతన పడ్డారని, ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా దానిని తొలగించారని పేర్కొన్నారు. ఇప్పుడు కబేళా ఏర్పాటు చేస్తే జంతు కళేబరాలు, దుర్వాసనలతో ఆప్రాంత ప్రజలను మరోసారి ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇటువంటివి నగరానికి దూరంగా నిర్మించాలన్నారు. స్వరాజ్యమైదానంలో అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చేపట్టినందున ప్రత్యామ్నాయంగా డిస్నీలాండ్ స్థలాన్ని పబ్లిక్ గ్రౌండ్‌గా మార్పు చేయాలని తాము మున్సిపల్ పాలకులకు చేసిన ప్రతిపాదనను పట్టించుకోలేదన్నారు. నగరంలో శిల్పారామం ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిందని, దానిని అక్కడ ఏర్పాటు చేస్తే అభివృద్ధికి దోహదపడేదన్నారు. డిస్నీలాండ్ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా పాలకవర్గం పట్టించుకోలేదన్నారు. మీడియా సమావేశంలో టిపిఎ అధ్యక్షులు వి.సాంబిరెడ్డి, నాయకులు సాంబిరెడ్డి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'లో 3,72,886 సర్టిఫికెట్లు పంపిణీ

జెసి డాక్టర్ పి.సంపత్‌కుమార్

ప్రజాశక్తి - విజయవాడ : జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించి 3 లక్షల 72 వేల 886 సర్టిఫికెట్లను జారీ చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తెలిపారు. 'జగనన్న సురక్ష' అమలుపై మంగళవారం ఆయన నగరంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 16 మండలాలు, 5 మున్సిపాలిటీల్లో 605 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 10,669 మంది వాలంటీర్లు ప్రజలకు సేవలందించారన్నారు. 7 లక్షల 23 వేల 354 కుటుంబాలకుగాను 6 లక్షల 79 వేల 538 కుటుంబాలకు సంబంధించి సర్వే పూర్తయిందన్నారు. వలస వెళ్లిన, మరణించిన, ఆసక్తి చూపని తదితర కారణాలతో మిగిలిన 43,816 కుటుంబాల సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రజల నుండి 3 లక్షల 94 వేల 415 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలో 3లక్షల 72 వేల 886 అర్జీలకు సర్టిఫికెట్లను జారీ చేసినట్లు చెప్పారు. వీటిలో 1,61,159 ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, 1,38,808 ఆదాయ సర్టిఫికెట్లు కాగా, మరో 72,919 సర్టిఫికెట్లకు సంబంధించి ఆర్‌వోఆర్ 1బి, రీ ఎస్యూరెన్స్, ఇంటిగ్రేటెడ్, కంప్యూటరైజ్డ అడంగల్, రీఎస్యూరెన్స్ ఆదాయ సర్టిఫికెట్లు, ఆధార్‌తో మొబైల్ నెంబర్ అనుసంధానం, ఆధార్‌తో చిరునామా మార్పు, న్యూ రైస్‌కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఓబిసి సర్టిఫికెట్, ఎన్‌కంబరెన్స్, జనన మరణ ధృవీకరణ సర్టిఫికెట్లను జారీ చేసినట్లు చెప్పారు. మిగిలిన సుమారు 13 వేల అర్జీలను గడువులోగా పరిష్కరిస్తామన్నారు. 'జగనన్న సురక్ష' నిర్వహణలో రాష్ట్రంలోనే జిల్లా నాలుగో స్థానంలో నిలిచిందన్నారు.

9న క్విట్ మోడీ... సేవ్ ఇండియా

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - మైలవరం : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ. ఈనెల 9 తేదీన విజయవాడలో జరిగే క్విట్ మోడీ సేవ్ ఇండియా కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. నూజివీడు రోడ్‌లోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. కార్మికుల పొట్టకొట్టి కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకువచ్చారని కార్మికుల హక్కులను కాల రాశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు, మండల అధ్యక్ష కార్యదర్శులు పుష్పకుమారి, సిహెచ్ సుధాకర్, వేముల శ్రీను మారేశ్వర రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం చేస్తున్న బాజీ తదితరులు

ప్రజాశక్తి మైలవరం : మైలవరానికి చెందిన షేక్ ఇసుబ్ అలీ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు దేవినేని యూత్ అధ్యక్షుడు షేక్ బాజీ రూ.5 వేలు మట్టి ఖర్చుల నిమిత్తం ఆలీ కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ దేవినేని ఉమా యూత్ ఆధ్వర్యంలో ముందు ముందు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ గబ్బర్, షేక్ గౌసి, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి మైలవరం : ప్రభుత్వం విద్యార్థుల కోసం చేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎస్ఎస్ఎ ఎపిసి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.ఉమా మహేశ్వరరావు అన్నారు. స్థానిక లీలావతి గిరిజన పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ కార్యదర్శి రాధాకుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గండిపడిన కంచల రోడ్డు పరిశీలన

కంచల రోడ్డును పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి- నందిగామ : నంది గామ మండలం లోని కంచల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మొన్నటి భారీ వర్షాలకు, వరదలకు నీటి ఉధతి పెరగడంతో గండి పడి రోడ్డు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలగడంతో నందిగామ శాసనసభ్యులుమొండితోక జగన్‌మోహన్ రావు మంగళవారం కంచల రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వర్షాలకు, వరదలకు నందిగామ మండలంలో కంచల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గండిపడి కొట్టుకుపోయాయని తెలిపారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి గ్రామస్తులు ఇబ్బంది పడుతుండటంతో ఆర్అండ్‌బి అధికారులకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. వారు ఈ రహదారిని పరిశీలించి, గండిపడి కొట్టుకుపోయిన తూముల ఏర్పాటు, రోడ్డు ఏర్పాటుకు సుమారు రూ.27 లక్షలవుతుందని అంచనాలు రూపొందించారని, ఫ్లడ్ డామేజ్ రోడ్స్ ఫండ్స్ నుండి త్వరితగతిన నిధులు మంజూరు చేయించి, రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

ప్రారంభించిన దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

గిరిప్రదక్షిణను ప్రారంభిస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం గిరి ప్రదక్షిణ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతుల వారు ఆలయానికి విచ్చేయగా. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి గిరిప్రదక్షిణ ప్రారంభించారు. అనంతరం శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన సేవ నందు పాల్గొన్నారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్, కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బంది శాస్త్రోక్తముగా పూజలు నిర్విహించగా మంత్రి పాల్గొని గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు తదితర సాంస్కతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాస రావు, బచ్చు మాధవీ కష్ణ చింతా సింహాచలం గార్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న 'బ్రో' బృందం

బ్రో చిత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న దుర్గగుడి అధికారులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం "బ్రో" చిత్ర బందం మంగళవారం విచ్చేశారు. ప్రముఖ కథానాయకుడు సాయి ధరంతేజ్, సముద్ర ఖని మరియు బందం. అమ్మవారి దర్శనానికి విచ్చేయగా వీరికి దేవాలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. ఆలయ ప్రధానార్చకులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి.గురు ప్రసాద్ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

సిబ్బందికి ట్రాఫిక్ పరికరాలు

పరికరాలను అందజేస్తున్న సిపి

ప్రజాశక్తి-విజయవాడ : ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా ట్రాఫిక్ పరికరాలను మంగళవారం అందజేశారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తమ వంతు కషిగా ట్రాఫిక్ సిబ్బందికి రేడియం జాకెట్స్, ఎల్.ఈ.డి.బాటన్స్, వీల్ లాక్స్, రెయిన్ కోట్స్, ట్రాఫిక్ కోన్ లను, సోలార్ బ్లింకర్ స్టాపర్స్ ట్రాఫిక్ నియంత్రణా పరికరాలను హైదరాబాద్ ఎస్.ఆర్.మీడియా సహకారంతో బి.ఎన్.ఆర్. జువెలరీ వారు స్వచ్ఛందంగా తయారు చేయించి అందించారు. ఈ పరికరాలను నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా చేతుల మీదుగా ప్రారంభించి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా మాట్లాడుతూ.... ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా గతంలో కొత్తగా పరికరాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా ఎస్.పి. పి.జాషువా , డి.సి.పి. మోకా సత్తిబాబు , ఏ.డి.సి.పి.లు ప్రసాద్ , సి.హెచ్. లక్ష్మీపతి , ట్రాఫిక్ ఏ.సి.పి. జే.వెంకట నారాయణ , బి.ఎన్.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ చరణ్ రెడ్డి , ఎస్.ఆర్.మీడియా మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్యారెడ్డి , ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

మూలారెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి- నందిగామ : అనపర్తి మండలం రామవరం గ్రామంలో మంగళవారం నాడు మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకష్ణారెడ్డి తండ్రి మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి మూలారెడ్డి ప్రథమ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర అంగనవాడి సెల్ అధ్యక్షులు ఆచంట సునీత, ప్రధాన కార్యదర్శి ఇంటి మాల ప్రవీణ, స్థానిక తెదేపా నాయకులతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

బదిలీ

ప్రజాశక్తి - గంపలగూడెం: సుదీర్ఘకాలంగా మండలంలో పలు బ్రాంచీల్లో ప్రజలకు సేవలందించిన ఎస్‌బిఐ క్యాష్ ఇన్‌ఛార్జి ఎల్.హెచ్.ప్రసాద్ బదిలీ అయ్యారు. 2011 నుండి స్థానిక స్టేట్ బ్యాంకులో విధులు నిర్వహించారు. అనంతరం అంతర్గత బదిలీపై గోసవీడు ఎస్‌బిఐలో పనిచేసి తిరిగి గంపలగూడెం వచ్చారు. దాదాపు 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎల్.హెచ్ ప్రసాద్‌కు తప్పనిసరై బదిలీ అయింది.

ఎంఇఒ కార్యాలయంలో సర్దుబాటుపై సమీక్ష

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానికంగా ఉన్న విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుల సర్దుబాటుపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎంఇఒ 1,2లు వరుసగా శ్యామ్ సుందర్, పివిడిఎల్ నరసింహారావులు ఉపాధ్యాయ నాయకులతో చర్చించారు. 20 మంది విద్యార్థుల్లో ఒకరు, ఆపైన ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉండగా, సదరు అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయుడు సెలవుపై వెళితే ఆరోజు ఆ క్లస్టర్ సిఆర్పి పనిచేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమీక్షలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పారదర్శకంగా, సమీక్ష ముగిసింది. ఇదిలా ఉంటే మండల వ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగానే ఉన్నందున ఇబ్బందులు తప్పవు.

మునేరు ఉధృతితో అపారనష్టం

ఆందోళనలో రైతులు... పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - నందిగామ : అధిక వర్షాల వల్ల మునేరు వరద ఉధృతికి నందిగామ, జగ్గయ్యపేట నియోజవర్గంలో వరి, మిర్చి, పత్తి, అపరాల పంటలు కూరగాయల పంటలు పూర్తిగా వరద ముంపునకు గురి కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి కౌలుకు తీసుకొని పండించుకుంటున్న పంటలు అకాల వర్షాలకు దెబ్బ తినడంతో మునేరు ఆయికట్టు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మీరు వరద ఉధృతికి పంటలు నాలుగు రోజుల నుండి వరద నీటిలో నానుతున్న నష్ట పరిహారం అంచనా వేయడానికి అధికార యంత్రాంగం కదలకపోవడంతో బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునేరు, కట్టలేరు, వైరా యేరు ఉధృతంగా పొంగడంతో వరి పైర్లు భారీగా దెబ్బతిన్నాయి. నందిగామ వద్ద మునేరుకు భారీగా వరదరావడంతో నందిగామ, ఐతవరం, అంబారుపేట, కంచెల గ్రామాల ప్రజల వరిపైర్లు, నారుమడులు ముంపు గురైనయి. మాగాణి రైతులు ఎకరానికి రూ.10 వేల రూపాయల పైబడి నష్టపోవాల్సి రావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అధిక వర్షాలకు మున్నేరు వరద ఉధతికి నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలో 16 వేల హెక్టార్లకు పైగా పంట నష్టం వాటిల్లినట్టు తెలుస్తుంది. నందిగామ మండలం కంచల గ్రామంలో సుమారు 1500 ఎకరాలకు పైగా కూరగాయల తోటలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. అంబారుపేట గ్రామం వద్ద వందల ఎకరాల్లో వరి పైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో ఆ ఇసుక మేటలు తొలగించడానికి లక్షల రూపాయల ఖర్చవుతుందని బాధిత రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 10 మండలాల్లో అధిక వర్షాలకు 2186 హెక్టార్లకు పైగా పైర్లు దెబ్బతిన్నాయని వ్యవసాయ అధికారులు మొక్కుబడి అంచనా వేశారు. మున్నేరు వరద ప్రవాహానికి పాతకంచెల గ్రామ రైతులు కన్నీరు పెడుతున్నారు. ఐతవరం వద్ద జాతీయ రహదారి మీదుగా ప్రవహించిన వరద ఉధతికి ఐతవరం గ్రామంలో 1350 ఎకరాలకు పైగా వరి పొలాలు, 500 ఎకరాలకు పైగా కూర గాయల తోటలు పూర్తిగా నీట మునగటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. 300 ఎకరాల్లో వరినాట్లు వేసుకున్న రైతులు భారీగా నష్టపోయారు. ఆకతోటల సాగుకు పేరున్న పాతకంచెల గ్రామంలో బచ్చలకూర, తోటకూర, పాలకూర మెంతికూర తదితర తోటలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోవడంతో చిన్న సన్నగా రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ఎకరానికి లక్ష రూపాయలు నష్టం

చలమల రామ్మోహన్ రావు, కౌలు రైతు, ఐతవరం

పది ఎకరాలు కౌలుకు తీసుకొని ఈ ఏడాది సాగు చేసిన మాగాన్ని పంట వరద ఉధతికి పూర్తిగా కొట్టుకుపోయిందని ఐతవరం గ్రామానికి చెందిన కౌలు రైతు చలమల రామ్మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 10వేలు చొప్పున సుమారు లక్ష రూపాయల పైబడి నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నారుమడి పూర్తిగా దెబ్బతిన్నది...

కొండ్రు ఆదాం, కౌలు రైతు పాత నందిగామ

రెండు ఎకరాలు కౌలు తీసుకొని ఏడాది సాగు చేయడం జరిగింది. వరి నాట్లు కూడా సిద్ధంగా ఉన్న దశలో మున్నేరు వరద వల్ల వరి నాడిమలు పూర్తిగా కొట్టుకుపోయినయని కన్నీరు మున్నూరు అయినారు. కూరగాయల తోటల్లో ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం కోల్పోయామని చెప్పారు.

ప్రధాన రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రధాన రహదారుల్లో పశువుల సంచారాన్ని నివారించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జిల్లాఅధికారులు, క్షేత్రాధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రహదారుల్లో పశువుల తొలగింపు, ఆక్వా జోన్, ఓటర్ల జాబితా పరిశీలన, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో పలుచోట్ల రహదారుల్లో అడ్డంగా పశువులు ఉంటున్నాయని, దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. జిల్లాలో ఆక్వాజోన్, నాన్ ఆక్వా జోన్ ఎంత ఉందో వివరాలు సేకరించాలని, ఆక్వా జోన్ల పరిధిలో ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలు ఏ మేరకు ఉన్నాయో వాటి వివరాలతో కూడిన నివేదికను ఈ నెల 11వ తేదీలోగా అందించాలని జిల్లా మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీలోగా సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు ఐ.కిషోర్, విజయ్‌కుమార్, పద్మావతి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంతృప్తికరంగా జగనన్న సురక్ష

నెల రోజుల పాటు జిల్లాలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకంతో ప్రజల సంతప్తిస్థాయిని పెంచగలిగామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మంగళవారం స్పందన సమావేశ హాలులో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత నెల ఒకటో తేదీనుంచి నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలలో సుమారు లక్ష మంది ప్రజలు హాజరయ్యారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు 90 శాతం మందికి అందడం పట్ల వారు ఎంతో సంతప్తి వ్యక్తం చేశారని స్పష్టం చేశారు. కష్ణాజిల్లాలోని గ్రామ, పట్టణ ప్రాంతాల్లోని 508 సచివాలయాల్లో జగనన్న సురక్ష నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ముఖ్యపాత్ర వహించిన అధికారులకు, సహకరించిన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, డిఎల్ డిఓ సుబ్బారావు పాల్గొన్నారు.

4న పంచాయతీ కార్మికుల చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-చల్లపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల నాలుగో తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా కోరారు. ఎపి పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్ని మాధవేంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు మంగళవారం కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు టెండర్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ పద్ధతిలో కార్మికులను కొనసాగించాలని, జీవోలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకాల ప్రసాద్, కె.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఇంజనీర్ రావి సురేష్‌బాబు ఆధ్వర్యంలో మండలంలోని సింగలూరు గ్రామానికి చెందిన అంధుడు నందం పెద్దిరాజులుస్వామికి ఆర్థిక సాయం, పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కిషోర్, రావి రాజేష్, నెరుసు శివకుమార్, గౌతమ్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను జయప్రదం చేయండి : ఎండిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జి.ఎస్.వి శేషగిరిరావు, తహశీల్దారు డి.వనజాక్షి అధ్యక్షతన "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమం సన్నాహక సమావేశం నిర్వహించడమైనది. ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ క్రీడా వేడుకలను గ్రామ సచివాలయం నుంచి మండలం, అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో తదితర సంప్రదాయ క్రీడలు జరగనున్నాయి. క్రీడా వేడుకల్లో యువత పెద్దఎత్తున పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. 17 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న, ఆసక్తి కలిగిన వారు వారి వివరాలు కార్యాలయంలో అందించాలి కోరారు.

ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటిల సమస్యలు పరిష్కరించండి

కాంట్రాక్టు ఇన్‌స్ట్రక్టర్ల సంఘం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): 2012 నుండి వివిధ ప్రభుత్వ, మునిసిపల్, జిల్లా పరిషత్ పాఠశాలలో వత్తి విద్యా భోదకులుగా పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని ఆ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష జిల్లా ఇంచార్జీ అడిషనల్ ప్రోజెక్ట్ కో-ఆర్డినేటర్ ఏ.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. సమగ్ర శిక్ష ద్వారా కష్ణాజిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, పి.ఈ.టి. కాంట్రాక్టు ఇన్‌స్ట్రక్టర్లు,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు పనివేళలకు సంబంధించి హాఫ్ డే జిఒ ఉన్నా కొంతమంది హెచ్.మ్.లు రెండు పూటలా పని చేయాలని ఒత్తిడి చేస్తు ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నరన్నారు కాబట్టి సమగ్ర శిక్ష కార్యాలయం నుండి మరల అన్ని పాఠశాలల హెచ్.ఎమ్.లకు ఎస్.పి.డి ఇచ్చిన టైమింగ్స్ ఆర్డర్ కాపీని పంపించి. అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గత నెలలో రిక్వెస్ట్, మ్యూచువల్, స్పాక్ బదిలీలు ఎస్.పి.డి. ఆదేశాల ప్రకారం మన జిల్లాలో కౌన్సిలింగ్ నిర్వహించి సర్వీసు, స్టేషన్, స్పాజ్ పాయింట్లు కేటాయించి పారదర్శకంగా బదిలీలు జరిపినందుకు యూనియన్ తరపున అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.మిగిలిన కొంతమందికి వారికి దగ్గర్లో ఖాళీ చూపించకపోవడం వలన ఆగిపోవడం జరిగిందని, కాబట్టి ఎస్పిడి కేటగిరి 1, 2 లో కూడా ఖాళీ చూపించమని కోరారు. దగ్గర్లోని 6,7,8 రోల్ వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో వారందిరిని సర్దుబాటు చేయలని కోరారు. చాలా మంది దూర ప్రయాణం చేసి అనారోగ్యం పాలవుతున్నారు. వచ్చే వేతనం రవాణా చార్జీలకు ఖర్చు అవ్వడంతో ఆర్థికంగాను, మానసికంగా ఇబ్బందులు పడుతున్నరన్నారు. అలాగే ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షురాలు వనజ, రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్ర, సలహాదారులు ఏ.శేషుబాబు, సుజాత, అశోక్, శ్రీదేవి పాల్గొన్నారు.

కాల్వలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మొవ్వ: చినముత్తేవి శివారు కోలెంటివారిగూడెం వద్ద గేదెలకోడు డ్రైన్‌లో ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయిన వ్యక్తి మృతదేహం మంగళవారం ఉదయం పెదముత్తేవికి సమీపంలోని డ్రైన్‌లో కనుగొన్నారు. ఈ విషయాన్ని మొవ్వ అగ్నిమాపక శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉధతంగా ప్రవహిస్తున్న గేదలకోడు మురుగుకాలవలో గేదెలను కడగడానికి వెళ్లిన ఉడుముల రాము (45) కాలుజారి పడిపోయి గల్లంతయ్యాడు. మొవ్వ ఫైర్ స్టేషన్ సిబ్బంది పర్యవేక్షణలో రెస్క్యూ టీమ్ గాలింపు చర్యలు చేపట్టగా పెదముత్తేవి వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్రపు డెక్క తొలగించండి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: కాలువలు, డ్రైన్‌లలో గుర్రపు డెక్క అడ్డుపడటం కారణంగా వర్షపు నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము తెలిపారు. కాలువల్లో పూడిక తీయించాలని కోరారు. అంగలూరు రైతుల కోరిక మేరకు పాలకోడు డ్రైన్ పూడికతీత పనుల కోసం వెనిగండ్ల రాము మరో ప్రొక్లెయిన్‌ను ఏర్పాటు చేశారు. పాలకోడు డ్రైన్ పూడిక తీత పనులపై డ్రైన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయలక్ష్మితో రాము మాట్లాడారు. రాము మాట్లాడుతూ సకాలంలో ప్రభుత్వం కాలువలు పూడిక తీతపనులు నిర్వహించి ఉంటే రైతులకు ఇటువంటి దుస్థితి దాపురించేది కాదన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంఓల రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యెర్నేని నాగేంద్రనాధ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, లింగం చిట్టిబాబు, యార్లగడ్డ రవి పాల్గొన్నారు.

కంప్యూటర్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ: కూచిపూడిలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సహాయక సంఘంలో రూ.70 వేలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ను మంగళవారం పామర్రు పాలశీతల కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ ప్రారంభించారు. అదే విధంగా కృష్ణామిల్క్ యూనియన్ ద్వారా అత్యధికంగా పాల రేటును అందజేస్తూ రైతులను ప్రోత్సహింస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు పైడిపాముల మనోహరం, సూపర్వైజర్ కైలా రమేష్, వేతన కార్యదర్శి మహంకాళి సత్య శ్రీనివాస్, టెస్టర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రమేష్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి: గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రశంసనీయమని జిల్లా మెడికల్, ఆరోగ్య అధికారిని డాక్టర్ జి.గీతాభాయి అన్నారు. మంగళవారం స్థానిక పొట్టి శ్రీరాములు వీధిలో రమేష్ స్పెషాలిటీ క్లినిక్స్ చల్లపల్లి శాఖను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉంటే అత్యవసర సమయంలో గ్రామీణ ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. స్వచ్ఛ చల్లపల్లి రథసారధి డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయానికి వైద్య సహాయం లభించక అనేక సందర్బాలలో తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యాధునిక వైద్య సేవలు ఏర్పాటు చేయటం ద్వారా గణనీయంగా ప్రాణనష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందన్నారు. దివిసీమ పరిసరప్రాంత ప్రజలు రమేష్ స్పెషాలిటీ క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన కోసం మనం ట్రస్ట్ నిర్వాహకురాలు డాక్టర్ టి.పద్మావతి, డాక్టర్ కే.రత్నగిరి, రమేష్ హస్పటల్స్ ప్రతినిధులు డాక్టర్ పి.శ్రీనివాసరావు, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ మధుకృష్ణ, డాక్టర్ అనూష, కోటేశ్వరరావు, జే.గణేష్ కుమార్ పాల్గొన్నారు.

ఫార్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మూడు రోజులు పాటు 1 నుంచి 10వ తరగతి వరకు జరిగే ఫార్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలతో కలిపి 70 పాఠశాలల్లో 5,450 మంది వరకు పిల్లలు పరీక్షలు రాస్తున్నారని విద్యాశాఖ ప్రతినిధులు పేర్కొన్నారు. మొవ్వలో ఈ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారిణి -2 కాటూరి శ్రీలక్ష్మి పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణలో కొనసాగిన ఈ పరీక్షలకు సిఆర్‌పిలు తాతా సమర్పణరావు, సిహెచ్.శ్రీమన్నారాయణ, చీలి నాగరాజు, సిహెచ్.నాగ హిమజ, కంచర్ల ఆంజనేయులు, పంది కృష్ణార్జున సహకరించారు.

హజ్ యాత్రికులకు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం విమానాశ్రయంలో హజ్ యాత్రికులకు చేసిన ఏర్పాట్లను ఏపీ స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, కమిటీ సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గౌస్ లాజం మాట్లాడుతూ ఈ ఏడాది హజ్ యాత్ర విజయవాడ నుండి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విజయవాడ నుండి ఎంబరికేషన్ ఏర్పాటు చేసి, ప్రతి హజ్ యాత్రికుడికి అదనంగా భారమైన 83 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరించడంపై ప్రతి యాత్రికుడు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

మహిళల పట్ల నిర్లక్ష్యం తగదు : ఐద్వా

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఐద్వా ఆధ్వర్యాన జరుగుతున్న మహిళల పోరుయాత్రను జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా కార్యదర్శి వి.జ్యోతి అన్నారు. దేశంలోని, రాష్ట్రంలోనూ చిన్నారులు, మహిళల పై హింస రోజు రోజుకి విపరీతంగా పెరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయన్నారు. ప్రభుత్వాల హింసను అరికట్టే వరకు పోరు చేయాల్సిందేనన్నారు. ఈ సందర్భంగా ఉయ్యూరులోని ఐదో వార్డులో ప్రచార జాత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు వేణుకుమారి ఐద్వా ఉయ్యూరు నాయకురాలు బి కీర్తి, నాగమణి, ప్రశాంతి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ట్రాక్టర్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల బాటలో ముందుకు సాగుతున్నట్లు ఎంపీపీ

రైతులకు సబ్సిడీ ట్రాక్టర్ల కీ అందజేస్తున్న వైసిపి నేతలు

అనగాని రవి తెలిపారు. మంగళవారం గన్నవరం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వంశీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాలకు చెందిన 12 మంది రైతులకు ట్రాక్టర్లు, 11 మంది వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు ఎమ్మెల్యే వంశీ పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఒక్కో క్క ట్రాక్టర్ రూ.7 లక్షలు ఖరీదు ఉండగా రైతు సబ్సిడీ కింద చెల్లించాల్సిన లక్ష రూపాయలు ఎమ్మెల్యే వంశీ తన సొంత నిధుల నుంచి చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎంపీపీ నగేష్, విజయవాడ రూరల్ మండలం జడ్పిటిసి సువర్ణరాజు, మేచినేని వెంకట శివ సత్యనారాయణ, ఎండి గౌసాని తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని

పలుచోట్ల మున్సిపల్ కార్మికుల ఆందోళన

నందిగామలో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి- నందిగామ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ ఆప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మి నెంట్ చేయాలని, ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించ కుంటే 7వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఆ తర్వాత ఆగస్టు 15 తర్వాత మున్సిపల్ కార్మికుల రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సయ్యద్ ఖాసిం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను విజయవాడ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు కోరారు. మంగళవారం కమిషనర్ పుండ్కర్‌ను ఆయన కార్యాలయంలో నరహరిశెట్టి నరసింహారావు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్‌యుఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ వేముల శ్రీనివాసు, విజయవాడ సిటీ సేవాదళ్ ఛైర్మన్ కురందాసు నూరి బాబు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొ న్నారు.

వన్‌టౌన్‌లో... కార్మికులతో నరహరిశెట్టి నరసింహారావు

జగ్గయ్యపేటలో మున్సిపల్ కార్మికుల నిరసన

జగ్గయ్యపేట : ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జగ్గయ్యపేట మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, మున్సిపల్ వర్కర్లు పి ఎలకమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపల్ ఆఫీస్ వద్ద కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు దేవుళ్ళు, సురేష్ పాల్గొన్నారు.

తిరువూరు : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. తమ సమస్యలను వ రి ష్క రిం చా ల ని అనేకసార్లు అధికారులకు అర్జీలు ఇచ్చుకున్నా ఎటువంటి ఫలితం లేకపోవ డంతో కార్మికులు ఈఆందోళన చేపట్టారు. ఎవర్ని లోపలకు వెళ్లనీయకుండా కార్యా లయ గేటుముందు కార్మికులు బైఠాయించా రు. స్పందించిన కార్యాలయ అధికారులు కమిషనర్ గురువారం వస్తారని, కార్మికులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు పరి ష్కరించే విధంగా కృషిచేస్తామని హామీ ఇవ టంతో కార్మికులు ఆందోళన విరమించారు.

తిరువూరులో...

ఇబ్రహీంపట్నంలో...

శేఖర్ వారియర్స్ జెర్సీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భవానీపురం : శేఖర్ వారియర్స్ టీం జెర్సీని జనసేన పార్టీ 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతు ఈ టీంలో ఒక సభ్యుడైన శేఖర్ చనిపోతే అతని జ్ఞాపకార్థంగా ఈ టీమ్ సభ్యులందరు కలిసి శేఖర్ అనే పేరు తమ టీమ్‌కు పెట్టుకోవడం అభినందనీయమన్నారు. ఈ టీం మరెన్నో విజయాలు సాధించాలని అనూష ఆశాభావం వ్యక్తం చేస్తూ వీరందరికీ అభినందనలు తెలియచేశారు. జెర్సీ స్పాన్సర్ చేసిన పద్మజా ఇంజనీరింగ్ వర్క్స్‌కి కతజ్ఞతలు తెలియజేశారు.

టీం జెర్సీని ఆవిష్కరిస్తున్న జనసేన అధ్యక్షురాలు తిరుపతి అనూష

మున్సిపల్ కార్మికులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ పురపాలక సంఘ ప్రభుత్వ ఉద్యోగ పారిశుద్ధ్య, పారిశుధ్యేతర కార్మికులకు 3 సంవత్సరములకు ఇవ్వవలసిన దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులను మున్సిపల్ ఛైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ సిహెచ్. మల్లేశ్వరరావు, వైస్ ఛైర్ పర్సన్లు, కో-ఆప్షన్ సభ్యులు, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు పెనుగంచిప్రోలు రక్షిత మంచినీటి సరఫరా పథకాలకు తీవ్రమైన ఆటంకం ఏర్పడింది. దీంతో వారం రోజులుగా తాగునీటి సరఫరా ఆగి పోయింది. వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించినప్పటికీ ప్రజలకు తాగునీరు కొంత మేర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సూచనల మేరకు సర్పంచ్ పద్మ కుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ రవికుమార్‌కు ఈ విషయమై వివరించారు. ఈ మేరకు వాటర్ వర్క్స్ సిబ్బందిని రంగంలోకి దింపి ప్రవహిస్తున్న మున్నేరు నదిలో తెగిపోయిన పైపులను మరలా అతికించి సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పునరుద్ధరించారు.

'మహాశక్తి' పై ప్రచారం

ప్రజాశక్తి- తిరువూరు : టిడిపి అధికారంలోకి వస్తే అమలుచేయనున్న మహిళాశక్తి, మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని ఎ.కొండూరు మండలం, మారేపల్లిలో ఆ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు మండల అధ్యక్షులు గడ్డి కష్టారెడ్డి, సర్పంచ్ తాళ్లూరి నాగేశ్వరరావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. తెలుగు మహిళా నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ మహాశక్తి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమాల నాగేశ్వరరావు, నాదెళ్ల నాగమణి, తెలుగు మహిళలు, తెలుగు యువత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎ.కమల

ఆశాలకు నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆశా వర్కర్లకు నాణ్యత లేని ఫోన్లు ఇవ్వటంతో 5 యాప్‌ల ద్వారా గర్భిణులకు పోషణ సర్వే, చిన్న పిల్లల సర్వే, విటమిన్ ఏ, ఇసి లిస్టు సర్వే, బాలింత సంరక్షణ సర్వేలకు ఫోన్ సక్రమముగా పని చేయకపోవడం, నెట్ వర్క్, బ్యాలెన్స్ లేకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ పని భారంగా మారటంతో పని చేయలేకపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కొత్త క్వాలిటీ ఫోన్లు ఆశా వర్కర్లకు ఇవ్వాలని సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపల్లి పిహెచ్‌సిలో గొల్లపూడి ఆశ వర్కర్స్‌తో జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులను చేయించొద్దని ఇప్పటికే డిఎంహెచ్ఓ ద్వారా తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు లీలా, ప్రశాంతి, విజయ, నాగమణి,సాయి రమణి తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : ప్రమాదంలో గాయపడ్డ ఒంటరి మహిళకు జనసేన నాయకులు మంగళవారం రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కూలి పని చేసుకుంటూ ఇద్దరు చిన్నపిల్లలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న విజయవాడ వైయస్సార్ కాలనీకి చెందిన జి.మల్లేశ్వరి అనే ఒంటరి మహిళ గత కొన్ని రోజుల కిందట కూలి పనికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై ఆమె చేతికి తీవ్ర గాయమై ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. మిత్రుల ద్వారా ఈ విషయం తెలుసుకొని బెంగళూరులో ఉంటున్న జనసైనికుడు ప్రకాష్ దావులూరి మానవతా దృక్పధంతో అతని స్నేహితుల ద్వారా ఆమెకు రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని కష్ణా జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సమ్మెట రాజానాయుడు చేతుల మీదగా మంగళవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం యువ నాయకులు దావు శరత్ , షేక్ ఖాజా పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

సంక్షేమ పథకాలు ఆపొద్దు...

ప్రజాశక్తి - తిరువూరు : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తూ ఇచ్చిన సర్క్యులర్ 12 14 తక్షణమే రద్దు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నియోజక వర్గ నాయకుల సమావేశం మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను నిలుపుదల చేయటమే కాకుండా జీవో నెంబర్ 17 తీసుకొచ్చి బోర్డులో ఉన్న రూ.830 కోట్ల ఉమ్మడి కష్ణా జిల్లాలో నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన లాగేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాసరావు, నాలుగు మండలాల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెన్నారావు, పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎంపి మాధవ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానం తరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం అంద జేశారు.

ఆశీర్వచనం అందుకుంటున్న ఎంపి దంపతులు

జనంలోకి జనసేన ఆశయాలు

పార్వతీపురం నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహన్‌రావు

ప్రజాశక్తి - పార్వతీపురం : ప్రజా సేవ చేయాలనే తలంపుతో, పవన్ కళ్యాణ్ సిఎం కావాలనే ఆకాంక్షతో జనసేన పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఆ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహన్‌రావు తెలిపారు. 25ఏళ్లుగా ప్రజాసేవలో ప్రజల మన్ననలను పొందానన్నారు. 'ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ' సందర్భంగా ఆయన పలు విషయాలను వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...నియోజకవర్గంలో గ్రామ బాట, రచ్చబండ చర్చ వేదికలు, ఆత్మీయ కలయికలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. 1998లో క్రిస్టియన్ మిషనరీలో పాస్టర్‌గా పని చేస్తూ పార్వతీపురం మన్యం జిల్లాలో అనేక క్రిస్టియన్ సంఘాలతో మమేకమై ఆయా సంఘాల్లోని సభ్యులకు అండగా ఉండడం ద్వారా మంచి గుర్తింపు పొందా. ఈనేపథ్యంలోనే ప్రజా సేవ చేయాలనే సంకల్పం నాలో బలపడింది. మొదటగా ప్రజా సంఘాల జెఎసిని ఏర్పాటు చేసి సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాను. అనేక సమస్యలు, అవినీతిపై పోరాడి వారికి అండగా నిలబడ్డా. అప్పట్లో మక్కువలో నివాసంగా ఉంటూ టిడిపిలో చేరి ప్రజాసేవతో ప్రజలకు చేరువయ్యాను. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదర్శాలతో కూడిన ఆశయాలకు ఆకర్షితుడనై 2022లో జనసేనలో క్రియాశీలక సభ్యుడిగా చేరాను. ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన అందించి, అవినీతిలేని పాలన రాష్ట్ర ప్రజలకు అందాలంటే పవన్ రావాలి, పాలన మారాలని దృఢంగా నమ్మి జనసేన పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నా. ఇటీవల గిరిజన గ్రామాల్లో వైసిపి ఎంఎల్‌ఎ జోగారావును తాగునీటి సమస్యపై జన సైనికులు అడ్డుకున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించని ఎంఎల్‌ఎ మా కార్యకర్తలపై కేసులు పెట్టడం హేయం. అందరినీ జనసేన ఆశయ బాటలో నడిపిస్తున్నా. పార్వతీపురం నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తెలుసుకొని నాకు చేతనైన సహాయాన్ని అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జనసేనను మరింతగా ప్రజల్లోకి తీసుకెళతాం.

జనాలతో మాట్లాడుతున్న అక్కివరపు మోహన్‌రావు

మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆకలితో వున్న పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టలేని వైసీపీ ప్రభుత్వ తీరు దారుణంగా వుందని తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ విమర్శించారు.మంగళవారం టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, బీసీ మైనార్టీ నాయకులు నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం 48వ డివిజన్ చిట్టినగర్ సెంటర్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తెలుగుదేశాన్ని మళ్ళీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు బడుగు, బలహీనవర్గాల ప్రజానీకం ఎదురుచూస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక పేదల కోసం అన్నక్యాంటీన్లు మళ్ళీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య

ప్రజాశక్తి-చల్లపల్లి

అఖండ భారతావనిలో సగర్వంగా ఆవిష్కృతమయ్యే అత్యున్నత జాతీయ పతాకం మువ్వన్నెల జెండా. అటువంటి మహోన్నత పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత భారతదేశ పౌరులుగా ప్రతిఒక్కరిపై ఉంది. పింగళి వెంకయ్య స్వగ్రామం చల్లపల్లి మండలం యార్లగడ్డ. తల్లిదండ్రులు పింగళి హనుమంతరాయుడు, వెంకటరత్నం. 1878 ఆగస్ట్ 2వ తేదీన ఆయన జన్మించారు. వెంకయ్య అమ్మమ్మ, తాతయ్యలు సీతమ్మ, చలపతిరావుల స్వగ్రామం మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి. చలపతిరావు పెదకళ్లేపల్లిలో దానేదారుగా పనిచేసేవారు. ఐదేళ్ల వయసు వచ్చే వరకూ వారి వద్దనే పెరిగారు. పెద్దకళ్లేపల్లిలోని పాఠశాలలో తొలి అడ్మిషన్ పొందారు. అక్కడే ఓనమాలు దిద్దారు. తర్వాత చలపతిరావుకు మొవ్వ మండలం భట్లపెనుమర్రుకు బదిలీ కావటంతో అక్కడే ప్రాథమిక విద్య, మచిలీపట్నంలోని హిందూ హైస్కూల్లో ప్రాథమికోన్నత విద్యను అభ్యసించారు. పింగళి వెంకయ్య తాత నుంచి తండ్రి, బాబాయిలు అత్యధికులు యార్లగడ్డ గ్రామానికి కరణాలుగా సేవ చేశారు. పామర్రు గ్రామ కరణం కుమార్తె రుక్మిణమ్మను వివాహం చేసుకున్న వెంకయ్యకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

19వ యేట సైన్యంలోకి...

ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన వెంకయ్య గారు తన 19వ యేట సైన్యంలో చేరేందుకు ముంబై వెళ్లారు. సైన్యంలో చేరి ఆఫ్రికాలో జరుగుతున్న బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే జాతిపిత మహాత్మాగాంధీని కలుసుకున్నారు. కొంతకాలానికి దేశంలో ప్లేగు వ్యాధి ప్రబలటంతో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చేశారు. ప్లేగు వ్యాధి నివారణ చర్యల అధికారిగా తన వంతు బాధ్యతలు నిర్వర్తించారు. ఇంగ్లీష్, జపాన్, సంస్కృతం, ఉర్దూ భాషలలో అనర్గంగా మాట్లాడగలరు. దాదాపు ఎనిమిది సంవత్సరాలు మచిలీపట్నం జాతీయ కళాశాలలో ఆయన అధ్యాపకునిగా సేవ చేశారు. తన స్వగ్రామం చల్లపల్లి మండలం యార్లగడ్డ నుంచి మచిలీపట్టణమునకు ప్రతి రోజు వెళ్లి విధులు నిర్వర్తించేవారు.

పత్తి వెంకయ్యగా గుర్తింపు

మునగాల రాజా గారి ప్రోత్సాహంతో వెంకయ్య మునగాల సంస్థానంలో వ్యవసాయక్షేత్రాన్ని స్థాపించి పరిశోధనలు చేశారు. అమెరికా నుంచి రకరకాల పత్తి విత్తనాలు రప్పించి ప్రయోగాలు చేశారు. 1909లో ఏలూరులో జరిగిన వ్యవసాయ ప్రదర్శనలో పరిశోధనా ఫలితాలను వెంకయ్య ప్రదర్శించగా ఆయన ప్రతిభకు

నేడు 147వ జయంతి



స్వర్ణపతకం లభించింది. తద్వారా ఆయనకు పత్తి వెంకయ్యగా పేరువచ్చింది, చల్లపల్లి సమీపంలో వ్యవసాయక్షేత్రం స్థాపించి దానికి స్వేచ్ఛాపురం అని నామకరణం చేశారు. అక్కడ చేసిన పరిశోధనలు బ్రిటీష్ వారి దష్టికి కూడా వెళ్లటంతో ఆయనకు రాయల్ అగ్రికల్చర్ సొసైటీ సభ్యత్వమిచ్చి గౌరవించారు. వజ్రాలపై కూడా పరిశోధనలు సాగించి వజ్రపు తల్లిరాయిని కనుగొన్న వెంకయ్యకు వజ్రాల వెంకయ్యగా పేరు వచ్చింది. 1919వ సంవత్సరంలో బందరు ఓడరేవు శిథిలమై పోవటం చూసి దాన్ని పునరుద్ధరించాలని గుర్తించిన వెంకయ్య బందరు ఓడరేవుపై నైజాం నవాబుకు రాజకీయంగా హక్కు ఉందని రుజువు చేస్తూ ఆంగ్లంలో ఒక గ్రంథమును వ్రాసి ప్రచురించారు. ఈ విషయం బ్రిటీష్ వారి కన్నెర్రకు కారణమైంది. అయితే వెంకయ్య గారిని నైజాం నవాబు బ్రహ్మాండం పట్టారు. బెజవాడ నుంచి స్పెషల్ కంపార్టుమెంట్లో నవాబుగారి అంతరంగిక సిబ్బంది "గార్డ్ ఆఫ్ ఆనర్" ఇచ్చి రాజబంధువుగా ఆహ్వానించి గౌరవించారు.

జాతీయ పతాకం రూపకల్పన

మహాత్ముని పిలుపునందుకుని 1906వ మనదేశానికో జాతీయ జెండా ఆవశ్యకను గుర్తించిన వెంకయ్య 1916వ సంవత్సరంలో కేవలం మూడు గంటల్లో మువ్వన్నెల జెండాను రూపొందించి బాపూజీకి అందించారు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో రూపొందించిన పతాకానికి మహాత్మాగాంధీ రాట్నం జోడించి, అదే సమావేశంలో వెంకయ్య రూపొందించిన జెండాను జాతీయ జెండాగా నిర్ణయిస్తూ ఏప్రిల్ ఒకటో తేదీన ఏకగ్రీవ తీర్మానం చేశారు.

చివరిలో సాధారణ జీవితం

తనలోని జాతీయ భావాలు, మేధస్సుతో దేశానికి అపరిమితమైన సేవ చేసిన పింగళి వెంకయ్య దేశం నుంచి ఏమీ ఆశించలేదు. చివరి రోజుల్లో విజయవాడ పాల ఫ్యాక్టరీ సమీపంలో ఓ సాధారణ ఇంటిలో గడిపారు. ఆయన బయటకు వెళ్లేటప్పుడు ఖద్దరు లాల్చీ, దానిపై నల్లటి కోటు వేసుకునేవారు. ఆయన స్నేహమాధుర్యాన్ని చవిచూసిన వారిలో నాటి ప్రముఖులైన డాక్టర్ తెన్నేటి చలపతిరావు, నీలంరాజు, వెంకట శేషయ్య, ఆయుర్వేద వైద్యులు గూడూరి నమశ్శివాయ, కె.ఎల్.రావు, సిటీ కంపెనీ అధినేత సిరీస్ రాజు ఉన్నారు. భారతదేశానికి ఎనలేని సేవ చేసిన పింగళి వెంకయ్య 1963 జులై 4వ తేదీన మరణించారు. ఆయన సేవలకు సరైన గుర్తింపునివ్వటంలో భారత ప్రభుత్వం కొంత అలస్యం చేసిందనే ఆవేదన ఉంది. ఆజాదీ కా అమృత మహోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య అని అధికారికంగా ప్రకటించి, గత సంవత్సరం జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించింది. పింగళి వెంకయ్య కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఘనంగా సన్మానం చేసింది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పింగళి వెంకయ్య కుమార్తెను ఘనంగా సత్కరించారు.

మొట్టమొదటిసారిగా లాల్ బహదూర్ శాస్త్రి వెంకయ్య గారికి గుర్తింపు తీసుకొచ్చారు. భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో విజయవాడకు వచ్చిన లాల్ బహదూర్ శాస్త్రి గాంధీహిల్ లోని గ్రంథాలయం హాలులో పింగళి వెంకయ్య ఫొటోను ఏర్పాటు చేయించి గుర్తింపునిచ్చారు. తర్వాత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై వెంకయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. భారత పోస్టల్ శాఖ పింగళి వెంకయ్య ముఖచిత్రంతో కూడిన స్టాంపు విడుదల చేసి గౌరవించుకుంది. పింగళి వెంకయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించాలి. దేశానికి మహోన్నతమైన జాతీయ పతాకాన్ని అందించిన మహనీయునికి నేటివరకూ భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని అందించకపోవటం శోచనీయం. విద్యార్థులందరికీ పింగళి ఘనత తెలిసేలా సిబిఎస్ఈ సిలబస్‌లో పింగళి వెంకయ్య జీవిత చరిత్రను చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంక్షేమ నిధులు జమ చేయకుంటే ప్రత్యక్ష ఆందోళన

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-గుడివాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేసి కార్మికులకు మనోవ్యధకు గురిచేయడం జరిగిందని, నిధులు వెంటనే ప్రభుత్వం జమ చేయకుంటే కార్మికులు రోడ్డుమీదకు వచ్చి ప్రత్యక్ష పోరాటం చేస్తామని బిల్డింగ్ యూనియన్ అధ్యక్షుడు రాజులపాటి బాబుజీ, ప్రధాన కార్యదర్శి జేమ్సులు హెచ్చరించారు.

మంగళవారం స్థానిక భవన నిర్మాణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2009 సంవత్సరానికి ముందు ఎన్నో వ్యయప్రయాసాలతో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సంఘల కోసం రూ.350 కోట్లు కేటాయించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమయంలో కార్మికులు దాచుకున్న 3 వేల కోట్లు, నేటి ప్రభుత్వం చెల్లించవలసిన రూ.2 కోట్లును జమ చేయకుండ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మా నిధులను నిర్వీర్యం చేసి తమ నిధులను మళ్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జాంపండు, సీతారామయ్య, శ్రీను, కార్పెంటర్, పంపుల, టెయిల్స్ యూనియన్ అధ్యక్షులు చిన్నా, శ్రీను, వెంకన్న, నాయకులు సత్యం, భైరవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గంతో జిల్లా నాయకులు

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుడివాడ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కొనసాగించాలని ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గుడివాడ పట్టణ రెండవ మహాసభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కొండ సభా అధ్యక్షత వహించగా గోపాల్ రావు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని ఆపేయడం జరిగిందని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని కొనసాగించాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను రిలీజ్ చేయాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుడికి బతికున్నంత కాలం సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తమ్మిశెట్టి లక్ష్మణరావు, అధ్యక్షులుగా దాసు శ్యాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రేపానికొండ, ఉపాధ్యక్షులుగా ఎస్కే గౌస్, రేపాని నాగరాజులు, సహాయ కార్యదర్శులుగా మదిరి కుమార్ బాబు, పల్లి పోలినాయుడులు, కోశాధికారిగా చల్లా రాంబాబులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, తదితరులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పాలకోడులో పూడికతీత

ప్రజాశక్తి-పెదపారుపూడి: ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు నాటు వేసిన వరి పొలాలు పూర్తిస్థాయిలో మునిగిపోవడంతో పెదపారుపూడి గ్రామ రైతులు కొంతమంది పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ దష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులు వెచ్చించి ప్రొక్లైన్ సహాయంతో గుర్రపు డెక్క

మరియు పూడికతీత ప్రారంభించినట్లు ఎంపీపీ గోగం సురేష్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, వైసిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లకు అవకాశం

ప్రజాశక్తి-అవనిగడ్డ: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీ బిఏ, బీకాం, బీఎస్సీలలో నూతన ప్రవేశం పొందేందుకు అడ్మిషన్లకు ఈ నెల 16 తేదీ వరకు అవకాశం ఉందని అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి తెలిపారు. మంగళవారం ఆ విలేకరులతో మాట్లాడుతూ యుజిసి నిర్ణయం మేరకు ఇంటర్ పాలిటెక్నిక్ ఐటిఐ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రవేశాలు కల్పిస్తున్నాం అన్నారు. ఓపెన్ స్కూల్ విధానం కూడా అందుబాటులో ఉందని కొరకు తమ సర్టిఫికెట్స్ అనగా ఎస్ ఎస్ సి ఇంటర్ మార్క్స్ లిస్ట్ ఆధార్ కొల ధ్రువీకరణ పత్రం ఓసి విద్యార్థులైతే బదిలీ సర్టిఫికెట్(టిసి) పాస్‌పోర్ట్ ఫోటోలు రెండు తీసుకొని ఏపీ ఆన్లైన్ సెంటర్లలో ప్రవేశ అప్లికేషన్ పొంది తప్పనిసరిగా ఒరిజినల్స్ కళాశాల వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఫీజు చెల్లించిన అనంతరం కళాశాల కార్యాలయము నందు సంప్రదించాలని తెలిపారు. అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఆర్ అంకారావు మాట్లాడుతూ తెలుగు ఇంగ్లీష్ మీడియంతో పాటు ఉర్దూ మీడియం కూడా అందుబాటులో ఉన్నదని తెలిపారు. వివరాలకు 7382929812, 9440176821, 9000436731 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మత్స్యకారులకు మౌలిక వసతులు కల్పించాలి

సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు

కోడూరులో మాట్లాడుతున్న నాగాంజనేయులు

ప్రజాశక్తి-కోడూరు: మత్స్యకారులకు మౌలిక వసతులు కల్పించాలని ఏపి సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోడూరు మండల పరిధిలోని పాలకాయతిప్ప గ్రామంలో మత్స్యకారుల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు ఎదుర్కుంటున్న వత్తి పరమైన సమస్యలను ఆయన దష్టికి తీసుకురాగా పాలకాయ తిప్పలో మినిజెట్టి నిర్మాణానికి అనుమతులు కొరకు ఫారెస్ట్ అధికారులు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించాలన్నారు. డ్రై ఫిష్ ఫ్లాట్ ఫారంలు నిర్మించాలన్నారు. వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ డైరెక్టర్ నాగిడి తాతారావు, సహకార సంఘాల అధ్యక్షులు కర్రి కృష్ణమూర్తి, చెన్ను రాంబాబు, నాయకులు చెన్ను నరసింహారావు, మోకా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించండి

ప్రజాశక్తి-చల్లపల్లి: మత్స్యకారులకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఏపి సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తిపరమైన కార్యక్రమాలు, శుభకార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు మత్స్యకారులు ఆయన దష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ రూ.5 లక్షలతో మత్స్యకారులకు ప్రత్యేకంగా పక్కా గహాలు నిర్మించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ నది పరీవాహక ప్రాంతాలలో, సముద్ర తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు ఇంకా పూరి గుడిసెల్లో నివశిస్తుండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తొలుత ఇటీవలి విద్యుత్ షాక్‌కు గురై ఇబ్బందుల్లో ఉన్న ఒడుగు నాగరాజును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ డైరెక్టర్ నాగిడి తాతారావు, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు ఒడుగు రామచంద్రరావు, నాయకులు పిత శ్రీనివాసరావు, కొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'బడుగు వికాసం' గొప్ప అవకాశం : కలెక్టర్ డిల్లీరావు

కార్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో పీడీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయవాడ : జగనన్న వైఎస్ఆర్ బడుగు వికాసం పథకం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన యువ పారిశ్రామిక వేత్తలకు లభించిన గొప్ప అవకాశమని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జగనన్న వైఎస్ఆర్ బడుగు వికాసం పథకం కింద ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మంజూరైన నూతన కార్లను మంగళవారం ఆయన నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయ ఆవరణంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ యువ పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా ప్రవేశ పెట్టిన వైఎస్ఆర్ బడుగు వికాస పథకాన్ని లబ్ధిదారులు గొప్ప అవకాశంగా మలుచు కోవాలన్నారు. ఈపథకం ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేయించడంతోపాటు ప్రభుత్వ పరంగా సబ్సిడీ అందించి పారిశ్రామిక వేత్తలను చేయాలనదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలోని వీరులపాడు మండలం బోదవాడకు చెందిన జీవన జ్యోతి స్వయం సహాయక సంఘ ద్వారా కటికల గంగమ్మ, రాజబాబుకు, జన చైతన్య స్వ య ం సహా యక బృంద ద్వా రా నందిగామ రత్న వంశీలకు ఒక్కొక్కరికి 9 లక్షల 14 వేల 260 రూపాయలతో నూతన కార్లను కొనుగోలుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇందులో ఒక్కొక్కరికి కెనరా బ్యాంకు నుండి 4 లక్షల 11 వేల 417 రూపాయల రుణ సహాయం, మరో 4 లక్షల 11 వేల 417 రూపాయల ప్రభుత్వ సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడు కేవలం రూ.91 వేలు మాత్రమే లబ్ధిదారులు వాట కింద చెల్లించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ కె. శ్రీనివాసరావు, ఎల్‌డిఎం ప్రియాంక, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : ఓటర్ల సర్వేను సకాలంలో పద్ధతి ప్రకారం చేపట్టాలని సెంట్రల్ నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారికి విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. అజిత్‌సింగ్ నగర్, 60వ డివిజన్‌లోని వాంబేకాలనీ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఆయన పలువురు అధికారులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బిఎల్‌ఓ (బూత్ లెవల్ ఆఫీసర్లు) లతో కలిసి ఓట్లను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ బిఎల్వోలకు సూచనలు చేస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ఆ ఇంట్లో వారి ఓటర్ల వివరాలను ఓటర్ల జాబితాతో సరి చూసుకోవాలని అన్నారు.

పలువురికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి వి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం సర్కిల్-2 కార్యాలయంలో నిర్వహించిన మొబైల్ కోర్టులో చెత్త రోడ్లపై వేస్తున్న, మురుగు ప్రవాహానికి అడ్డుపెడుతున్న, రోడ్లపైన పెంపుడు జంతువులను ఉంచుతున్న, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కేసులు పెట్టి మొత్తం 24 మందికి జరిమానా విధించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు మొబైల్ కోర్టులో దాఖలు చేసిన ఛార్జీషీటు ఆధారంగా రూ.7,280 జరిమానా విధించారు.

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: GUDIVADA
I.A.218/2023 IN O.S.No.265/2016

Between:
Meegada Purnachandra Rao and another ...Petitioners
And
Meegada Koteswaramma and 4 others ...Respondents

SUMMONS TO 5 th RESPONDENT

To
Angadala Jhansi w/o Venkateswara Rao, Hindu, Aged about 49 years, R/o Beside M.Z. Nasar Urudu School, Near Gudivada 1 town Police Station, Gudivada, Krishna District. ..5th Respondent.

Please take notice that the Plaintiffs have filed a Suit for Partition of the plaint Schedule properties against the Defendants 1 to 5 in the above Court of Law. Now it is coming for service of summons in Final Decree Petition.

Despite of several efforts made by the Plaintiffs to cause summons served upon you, you have failed to appear before the Honorable court, as such this notice by publication is ordered by the Honorable court. Hence you the 5 th defendant are hereby required to appear before the above Honorable court on **21-8-2023 at 10.30 A.M.** either in person or by pleader.

In default of your appearance on the aforementioned date and time, you will be set-exparte and the case will be heard and determined in your absence by granting the relief's prayed in the Petition.

(By order of the Honorable Court)
Gudivada
31-07-2023

K. Siva Prasad,
Advocate, Gudivada,
Krishna District,
Mobile: 9346601854.

మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
ఐ.పి.నెం.11/2023

బిట్వీన్:
సంబాని సాహిత్య మరియు ఇతరులు ...పిటీషనర్స్
మరియు
శ్రీమతి వికృత యేసు కుమారి మరియు 7 మంది వగైరాలు ...రెస్పాండెంట్స్

1.వి.యేసు కుమారి, భర్త పేరు శ్రీనివాసారావు, హిందూ, వయస్సు 50 సం॥. డి.నెం.61-1-142, డ్రైవర్స్ కాలనీ, ఆంజనేయ స్వామి గుడి వద్ద, హెచ్.బి కాలనీ, మచిలీపట్నం-521001. **1వ రెస్పాండెంట్**

2.జి.శ్రీనివాసులు, హిందూ, వయస్సు 45 సం॥. శ్రీ వరలక్ష్మి ఫర్నిచర్స్, బందరు బస్సుస్టాండ్ వద్ద, మచిలీపట్నం-521001. **4వ రెస్పాండెంట్**

3.ఎ.కుమారి, భర్త పేరు రవి, హిందూ, వయస్సు 50 సం॥. డి.నెం.6-14-45/3, అగ్గిమండలం కోటయ్య వీధి, వాగు సెంటర్, విజయవాడ-520001 **6వ రెస్పాండెంట్**

పైన తెలిపిన దావా నందు పై ప్రతివాదుల హాజరు నిమిత్తం కోర్టు వారు దావాను ది.25-08-2023వ తేదికు వాయిదా వేసియున్నారు. కావున సదరు పై ప్రతివాదులు పై తేదీ నందు ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టుకు హాజరు కావలెను. లేనిచో సదరు కోర్టువారు పై ప్రతివాదులకు వ్యతిరేకంగా కేసును తీర్మానించెదరు.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

పెద్దిశెట్టి నిరంజన్ రావు,
ముత్యాల దుర్గశ్రీ,
అడ్వకేట్స్, విజయవాడ.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, గుడివాడ
E.P. No. 26/2022 in O.S. No. 358/2020

Between:
Thommandru Prabhakara Rao ***...Decree Holder***
AND
Simhadri Lakshmana Rao ***...Judgement Debtor***

వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, వలివర్తిపాడు గ్రామపంచాయతి అందు గల నివేశన స్థలం Ac. 71 Square Yards మరియు అందులోని RCC Roofed Shed డోర్ నెం. 11/219, అసెస్మెంట్ నెం. 1068012249 లో R.S. No. 250 కలిగినటువంటి ఇంటి స్థలం, అందలి RCC Roofed Shed గుడివాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకు JDR కు చెందిన ఆస్తికి హద్దులు.
తూర్పు: మున్సిపల్ బజారు. **దక్షిణం:** గద్దె అర్జునరావు గారి స్థలం. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** రోడ్డు.

DHR విలువ: రూ. 25,00,000/-
Amin విలువ: రూ. 34,00,000/-

Encumberance Certificate ప్రకారం షెడ్యూల్ ఆస్తి మీద ఎటువంటి అన్యాక్రాంతములు, మార్టిగేజ్‌లు గాని లేవు. సదరు షెడ్యూల్ ఆస్తిని పై తెలిపిన కోర్టు నందు **ది. 17-08-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు పై కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కొనుగోలు చేయదలచినవారు ది. 17-08-2023వ తేదీన జరుగు వేలంలో కోర్టు వారి నిబంధనలకు లోబడి పాల్గొని పాడుకొనవచ్చును. కనుక యావన్మందికి ఈ విషయం తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

B.DEVADANAM
నూజివీడు Advocate, Nuzvid
తేది:02-8-2023 Cell: 9347474135

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం.5/2021
ఐ.ఏ.నెం. 112/2015
ఓ.యస్.నెం. 3/1977

అనంతరాజు వెంకట శేషమ్మ..డి.హెచ్.ఆర్./పిటీషనర్
మరియు
కొణికి శ్యామలాదేవి మరియు 14 ఇతరులు ...జె.డి.ఆర్./రెస్పాండెంట్లు

To
రాజుపాలెం ఆదిశేషు, S/O. సీతారాం, యస్.సి. రైల్వే, విజయవాడ - ఆర్-9

పై నంబరు ఐ.ఏ.నెం.5/2021 లో పై కోర్టు నుంచి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ పై చూసిన రెస్పాండెంట్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ది. 16-8-2023న పై ఆర్-9 స్వయంగాగానీ, 2 వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. అలా చేయని పక్షములో వాళ్ళ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

చీరాల,
తేది : 29-07-2023.
వాయిదా తేది : 16-8-2023

ఇట్లు
బి.యన్.మూర్తి
అడ్వకేట్, చీరాల.
BSNL office road
CHIRALA-523155
Cell: 93467 11020

ప్రకటన

నా క్లయింట్ కృష్ణాజిల్లా, గన్నవరం శివారు మర్లపాలెం కాపురస్తులు కుందేటి సాంబశివరావు కుమారుడు కుందేటి రవి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్ యొక్క పితామహుడు అయిన కుందేటి రత్తయ్య గారు దిగువ షెడ్యూలాస్తిని గన్నవరం సబ్ రిజిష్టార్ నందు డాక్యుమెంట్ 3793/1943 గా రిజిష్టి పొంది సుమారు 25 సం॥ క్రితం కుందేటి సాంబశివరావుని మాత్రమే వారసుడిగా కలిగి ఇంటేస్టేట్‌గా మరణించినారు. తదుపరి సదరు కుందేటి సాంబశివరావు షెడ్యూలాస్థిని నేటి వరకు స్వాధీన హక్కు భుక్తములో ఉంచుకోనుచూ, 2023 సం॥ కుందేటి సాంబశివరావు మరియు వారి వారసులైన (1) కుందేటి ఏసుబాబు (2) అవుటపల్లి వీర కుమారి (3) యల్లా శ్రీలక్ష్మి అను వారలు డాక్యుమెంట్ 2490/2023 గా నా క్లయింట్ అయిన కుందేటి రవికి షెడ్యూలాస్థిని దఖలు పరిచినారు. సదరు రిజిస్ట్రేషన్ నాటికి యమ్.ఆర్.ఒ వద్ద నుండి ఏటువంటి వారసత్వ సర్టిఫికేట్ తీసుకొననందున ఈ రోజున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు కుందేటి రత్తయ్యకు పైన తెలిపిన వారే హిందూ వారసత్వరీత్యా వారసులని ఇక ఏవరూ లేరని, అటులగాక ఎవరైనా ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో క్రింది అడ్రస్సుకు తెలుపగరని లేని యెడల తదుపరి జరుగు కార్యర్థములలో నా క్లయింట్‌ను బైండు చేయజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలాస్థి

కృష్ణాజిల్లా, గన్నవరం శివారు మర్లపాలెం
ఆర్.ఎస్.220/2 నందు గల చ.గ.96.8 ఖాళీ నివేశ స్థలం హద్దులు
తూర్పు:పొన్నం శివరామశాస్త్రి దక్షిణం: ప్రహరి గోడ
పడమర:జాయింటు దారి, ఉత్తరం:ప్రహరి గోడ

ఇట్లు
S.R.M. Chamer of Law
రిమ్మనపూడి త్రినాథ్‌బాబు
న్యాయవాది,
G2, Sree Apartments, Opp.ITI College,
LIC colony, Vijayawada.
Cell : 9885227650

In The Court Of The III Addl. Junior Civil Judge at Vijayawada
O.S.No.712/2021

Between:
Dusa Bhaskara Rao ...Plaintiff
And
Podili Saraswathi & 2 Others ....Defendants

To,
Pasam Sindhu W/o Durga Rao, C/o. Ramu, Gottemukkala Road, Kanchikacherla, Krishna Dist.

Please take notice that the matter is posted to 06-10-23 for appearance. The Suit is field for recovery of amount due under promote. If you are not attend the Hon'ble Court on 06-10-23 at 10-30AM, Otherwise The matter will be decided exparte.

Vijayawada
Dt:31-07-23

N.Srinivasa Rao,
Advocate,
38-1-22, Governorpet,
Vijayawada-2,
Cell:9490291765

IN THE COURT OF THE HON'BLE IInd ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P.No.1/2022

Between:
Akkarapaka Neelima ...Petitioner
And
Damarla Santhi & Others ...Respondents

To,
Respondent No.3: M.Pushpa, W/o Not Known, Hindu, Aged about 58 years, C/o.Vara Lakshmi, R/o.D.No.24-28/2-36, Nandamuri Narasimha Rao Street, Rokallapalem, Durgapuram, Vijayawada-520003.
Respondent No.5: Kotakonda Siva Kumar, S/o. Ramu, Hindu, Aged about 35 years, R/o. 1st Line, Gulabhi thota, Durgapuram, Vijayawada-520003.
Respondent No.6: Kotakonda Suresh Kumar, S/o. Ramu, Hindu, Aged about 37 years, R/o. 1st Line, Gulabhi thota, Durgapuram, Vijayawada-520003.
Respondent No.7: Kotakonda Sunitha, W/o. Suresh Kumar, Hindu, Aged about 33 years, R/o. 1st Line, Gulabhi thota, Durgapuram, Vijayawada-520003.
Respondent No.8: Bindusree, D/o. Not Known, Hindu, Aged about 30 years, R/o. Ladies Hostel, Near Good Morning Hotel, Surya Raopet, Vijayawada-520002.
Respondent No.15: Dhanalakshmi, W/o. Not Known, Hindu, 56 years, R/o. Durgapuram, Vijayawada-520003.
Respondent No.27: Ponnada Raji, W/o. Ponnada Brahmam, Hindu, Aged about 47 years, R/o. Ramalayam Street, Tenali, Guntur District.
Respondent No.29: Usha, W/o. Not Known, Hindu, 36 years, R/o. D.No.43-27/2-14/5-2, Dilsukh Nagar, Hyderabad.

పై నెంబరు దావాలోని 3వ, 5వ, 6వ, 7వ, 8వ, 15వ, 27వ మరియు 29వ ప్రతివాదులైన వారు పై కోర్టు వారి ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తము ది.23-08-2023వ తేదీన ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా కానీ, మీ తరపు న్యాయవాది ద్వారా కానీ ఈ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల పై నెంబరు గల దావాను మీ పరోక్షమునందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-08-2023

ఇట్లు
మల్లంపల్లి భవానీ శంకర్,
చిట్టూరి.వి.కావ్యా,
న్యాయవాదులు,
డోరు నెం.21-11/15-4,
మధురా నగర్, విజయవాడ,
సెల్ నెం.9652206666, 8886336666.

CHANGE OF NAME

I, **PARVATHANENI SOWJANYA (OLD NAME) W/O.VENKATA KRISHNA RAO,** Resident of D.NO.3-132, Edupugallu, Krishna District, Andhra Pradesh-521151, have changed my name to **PARVATHANENI SOWJANYA KUMARI.** Hereafter my name is known as **PARVATHANENI SOWJANYA KUMARI.**

IN THE COURT OF PRL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. 432 of 2021

Between:
State Bank of India, RACPC, Benz Circle, rep by Chief Manager, Vijayawada ...Plaintiff
And
1.Akurathi Sampath Babu Son of Late Ramachandra Rao, D.No.41-12-5, Gundu Kotaiah Street, Krishna Lanka, Vijayawada-13. ...First Defendant

First Defendant take suit summons in the above Suit filed against you by the bank for realization of the suit amount of Rs. 5,05,000/- under the loan account no. 31891259753 and the said suit stands posted to 25-08-2023 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10-30AM., personally or through an advocate. Else next step follows.

//By Order//
T.V.N.Vasudeva Rao,
Advocate for Plaintiff.

IN THE COURT OF THE HONORABLE PRL.SENIOR CIVIL JUDGE: GUDIVADA
E.A. 1/2023 IN E.P.No.27/2023
IN O.S. No. 247/2006

Between:
Sannala Sivarama Chandra Prasad ... Petitioner/D.H.R.
AND
Sunkara Sri Krishna and 3 Others ... Respondents/J.D.R's 1 to 4.

SUMMONS TO RESPONDENTS 2 TO 4

To
1. Sunkara Vijaya Durga, W/o. (Late) Sri Krishna, Hindu, Aged about 58 years, House wife, **(R-2)**
2. Sunkara Lakshmi Narayana Prasad, S/o. (Late) Sri Krishna, Hindu, Aged about 30 years, **(R-3)**
3. Sunkara Meghana, D/o. (Late) Sri Krishna, Hindu, Aged about 32 years House wife, **(R-4)**

Respondents 2 to 4 are Residents of Flat No. 403, Surekha Towers, Opposite Fire Station, Machilipatnam, Krishna District - 521 001. Krishna District. ...Respondents 2 to 4.

Please take notice that the Petitioner/DHR have filed a Execution Petition to realize the Decretal Debt against Estate of Deceased Sunkara Sri Krishna and now it is coming for service of summons to his legal representatives i.e., you the Respondents 2 to 4.

Despite of several efforts made by the Petitioner/DHR to cause summons served upon you, you have failed to appear before the Honorable court, as such this notice by publication is ordered by the Honorable court. Hence you the Respondents 2 to 4 are hereby required to appear before the above Honorablecourt on 21-8-2023 at 10.30 A.M. either in person or by pleader.

In default of your appearance on the aforementioned date and time, you will be set-exparte and the case will be heard and determined in your absence by granting the relief's prayed in the Petition.

(By order of the Honorable Court)
Gudivada
31-07-2023

K. Siva Prasad,
Advocate, Gudivada,
Krishna District,
Mobile: 9346601854.

మణిపూర్ నిందితులను శిక్షించాలని నిరసన

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): మణిపూర్ గిరిజనులపై జరిగిన దాడిని ఖండిస్తూ ఉంగుటూరు గ్రామంలో పిఎస్ వద్ద ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి జి కోటేశ్వరమ్మ, ఉదయలక్ష్మి, సభ్యులు లక్ష్మి రాధా, రంగమ్మ, కమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉయ్యూరులో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని, అల్లర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని కోరుతూ గుడ్లవల్లేరు, కౌతవరం పిహెచ్‌సిల వద్ద నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు సీహెచ్.చందన, ఆశ యూనియన్ కార్యదర్శి ఐ.ఇందిర, సిఐటియు మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు, గుడ్లవల్లేరు పిహెచ్‌సి నాయకులు టి.తులసి, కే జ్యోతి, లక్ష్మి, నీలిమ, కౌతరం పీహెచ్సీ నాయకులు బి వరలక్ష్మి, ఎస్ స్వర్ణలత, ఎన్ దేవి, దుర్గ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు:** మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వల్లూరు చంద్రశేఖర్, నిస్సి టెలివిజన్ డైరెక్టర్ శేఖర్ ఇందుపల్లి, వైస్ ప్రెసిడెంట్ సాల్మన్, కార్యదర్శి ఈడుపుగంటి సాల్మన్ రాజ్,

మెండురి కిషోర్ బాబు, మట్ట జీవన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** నాగళ్ల రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వం మణిపూర్‌లో విఫలమైందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ విమర్శించారు. ఈ సమావేశంలో నిస్సి ఛానల్ డైరెక్టర్ ఇందుపల్లి శేఖర్, ఉయ్యూరు మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరి జాన్ క్రాస్, బీఎస్పీ నాయకులు ప్రసాద్ దళిత ఐక్యవేదిక నాయకులు పెనమాల నాగ కుమార్, సమత సైనిక్ అధ్యక్షులు టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని 23వ డివిజన్లో నివసిస్తున్న మోకా నాగరాజుకు చెందిన ఇల్లు సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరగటంతో అగ్నికి ఆహుతైనది. మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకష్ణ వారిని పరామర్శించి జనసేన పార్టీ తరపున ఆ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ ఇంచార్జ్ పినిశెట్టి వేణు, 25వ డివిజన్ ఇంచార్జ్ జలీల్, గంపల కష్ణ ఎండి సమీర్, ఎండి బాషి, మనీబాబు, బండి కరుణాకర్ పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ఎల్ఐసి ప్రచార రథం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం రూరల్‌లోని గ్రామాల పరిధిలో ఎల్ఐసి ప్రచార రథాన్ని మంగళవారం ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర్‌బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి పాలసీ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎం శివనాగప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : సాగుచేస్తున్న ప్రతి రైతుకు ఎకరానికి రూ.10వేలు సాగుసాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో ఈ నెల 7న విజయవాడలో జరిగే చలో విజయవాడ రైతుల ధర్నా పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి తాతయ్య మాట్లాడుతూ దేశంలో రైతు ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉండడం భాదకరమన్నారు. పేదరైతులు, కౌల్‌రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉండం వల్లే ఉత్పత్తులు అమ్ముకోలేకపోతున్నరన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలోని ప్రతి రైతు 2.45 లక్షల రుణభారంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎం.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం శ్రీకాకుళంలో నిరుపేద యానాది కుటుంబానికి చెందిన తుమ్మ వెంకటేశ్వర్లు గత వారం ఆక్సిడెంట్ జరిగి కాలు ఎముక ఫ్రాక్చర్ అయినందున మచిలీపట్నం సాయి ప్రసాద్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా ఆరోగ్యశ్రీ ద్వారా విరిగిన ఎముకకు ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగు యువత నాయకులు శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించి ఆసుపత్రి సిబ్బందితో మెరుగైన చికిత్స అందించాలని సూచించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

బాలగంగాధర్ తిలక్ వర్ధంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: స్వరాజ్యం నా జన్మ హక్కు అంటూ నినదించిన స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ 103వ వర్ధంతిని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు ఘంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు, లుక్కా వెంకట పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి తరలివెళ్లిన సర్పంచులు

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్రంలో సర్పంచ్ల సమస్యలు ఢిల్లీ పెద్దలకు తెలియజేసి పరిష్కారం కోరేందుకు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ సంఘం ఆధ్వర్యలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి ఆకునూరు సర్పంచ్, ఉమ్మడి కష్ణాజిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోలి వసం తకుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్లు మంగళవారం గన్నవరం విమానాశ్రయం నుండి తరలివెళ్లారు. పంచాయతీల నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి దొంగిలించ డంపై ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేసే దిశగా పంచాయతీరాజ్ చాంబర్ వ్యవస్థాపక అధ్య కుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి తరలి వెళుతున్న ట్టు వసంతకుమార్ తెలిపారు. సంఘం అధికార ప్రతినిధి తిమోతి, ప్రధానకార్యదర్శి కాగిత గోపాలరావు, మండలి ఉదయ్భాస్కర్, ఎం. రవిప్రసాద్, పి.సురేశ్, కొప్పుల సీతారామయ్య ఢిల్లీ వెళ్లిన వారిలో ఉన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: స్థానిక భాస్కరపురంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం నాసా స్పేస్ సెటిల్మెంట్ అవార్డు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత ఏడాది నిర్వహించిన నాసా నేషనర్ ఏరోనాటికి స్పేస్ ఎడ్మినిస్ట్రేషన్ ప్రాజెక్టుకు శ్రీ చైతన్య పాఠశాల నుండి 14 మంది విద్యార్థినీ విద్యార్థులు అందించిన 2 ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో ఎంపిక అయ్యాయి. ప్రిన్సిపల్ ఆర్వీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులలో మొత్తం ఏడుగురు విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారన్నారు. విజయం మురళీకష్ణ, ఆర్ఐ రాజేష్, అకడమిక్ కోఆర్డినేటర్ అశోక్ కుమార్ చేతుల మీదుగా మెమొంటోలు, సర్టిఫికేట్స్, మెడల్స్ అందించామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రయోగాత్మకంగా చేసిన ప్రాజెక్టులకు ఇంటర్నేషనర్ స్థాయిలో

బహుమతులు రావటం సంతోషంగా ఉందన్నారు. డీన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 2022-23 అమెరికాలో నిర్వహించిన ఐఎస్డిసి కార్యక్రమంలో పాల్గొన్న పెడన చెందిన ప్రియా లాలిత్య, కోమల్‌లను ప్రశంసించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ మణికంఠ, నాసా ఇన్చార్జ్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో వసతులు కోరుతూ వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లిలోని జగనన్న కాలనీ మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరుతూ బంటుమిల్లి ఎంపీడీవోకు సిపిఎం నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారుగా మూడు సంవత్సరాలు క్రితం జగనన్న కాలనీ పేరుతో బంటుమిల్లిలోని శ్మశానాల దగ్గర దాదాపుగా 600 మందికి ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు. చెరువుల సముదాయంలో ఇల్లు కేటాయించారని, కనీస సదుపాయాలు కల్పించలేదని

అన్నారు. ఇప్పుడు చిన్నపాటి వర్షానికి జగనన్న కాలనీ చెరువులను తలపిస్తుందని ఆయన అన్నారు ఈ మధ్యన కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ కరెంటు కలెక్షన్ వాటికి ఇవ్వలేదని లబ్ధిదారులు గొడవ చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి జగనన్న కాలనీ మెరకతోలే పని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ గోష్, పొదిలి వెంకన్న, నాగిసటి కృష్ణ, నాగిశెట్టి చంద్రశేఖర్, వంగల రాజు, సిఐటియు నాయకులు కొమ్మలపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలో మహిళలకు ప్రాధాన్యత : కొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మహానాడు వేదికగా నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో ద్వారా మహిళలకు రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యతగా మహాశక్తి కార్యక్రమాన్ని తీసుకొస్తున్నామని కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం మచిలీపట్నం మండలంలోని బొర్రపోతుపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీలోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.1.22 లక్షల ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రపోతుపాలెం సర్పంచ్ గట్టే నాగ సుశీలమనీ, దేవరపల్లి అనిత, లక్ష్మీ, రమ్య, ప్రభావతి, సులోచన, మవులమ్మ, మోదుగుమూడి దుర్గ, కుంచె నాని, లంకె నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులరైజ్ చేయాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ధనికొండ నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు రూ లక్ష జీతం ఇచ్చినా తక్కువేనన్నారు. పారిశుధ్య కార్మికులు చేసే పని మరి ఎవరూ చేయలేరని చెప్పారు. అధికారం రాగానే ఆరు నెలల్లో పర్మనెంట్ చేస్తామని సిఎం ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. జనాభాకు అనుకూలంగా కార్మికులకు కొత్తగా పని కల్పించాలన్నారు. 60 ఏళ్ళు నిండిన కాంట్రాక్ట్ కార్మికులను రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని, పారిశుధ్య కార్మికుల సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి జూటూరు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు రెడ్డి నాగబాబు, చరణ్ శెట్టి దుర్గ ప్రసన్నుడు, గిరిజన్, సుబ్బారావు, సిరంశెట్టి విజయ, సుబ్బలక్ష్మి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఘంటసాల: టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పుట్టిన రోజు వేడుకలను ఘంటసాల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొడాలిలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి కళ్యాణ మండపంలో జరిగిన కార్య క్రమంలో వర్ల రామయ్య పుట్టిన రోజు కేక్ ను మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు కట్ చేసి రామయ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినపూడి భానుప్రకాష్, వేవ మూరి సాయి వెంకటరమణ, సూరపనేని శివరామప్రసాద్, యార్లగడ్డ వీరభద్రరావు, పరిశె చలపతి, గుత్తికొండ వరప్రసాద్, దిరిశం వెంకట్రావు, అచ్చెంపాలెం సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు, సోలే శ్రీను, కొమ్ము సుందరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** మండల టిడిపి నాయకులు విజయవాడలోని రామయ్య స్వగహంలో కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కలపాల కిషోర్, విజయ ప్రకాష్, రాసూరు బుడ్డాలు తదితరులు పాల్గొన్నారు.

బాల్ పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రీయా బాల్ పురస్కార్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరానికి గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డులను ప్రధానం చేసేందుకు 18 సంవత్సరాల లోపు బాల బాలికల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా కీడలు, సామాజిక సేవా రంగం నూతన ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ సాంస్కృతిక సాంప్రదాయాలు తదితర రంగాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాల బాలికలు అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత గల బాల బాలికలు తమ దరఖాస్తులను ఆగస్టు 31వ తేది లోపు https://awards.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

'ఠాగూర్'ను సందర్శించిన విశ్రాంత సంచాలకులు

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేట బందర్ రోడ్‌లోని ఠాగూర్ స్మారక గ్రంథాలయాన్ని విశ్రాంత పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు పాలపర్తి ప్రభాకర రావు మంగళవారం సందర్శించారు. అన్ని విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయానికి కొన్ని పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రంధాలయ అధికారిణి కె.రమాదేవి, విశ్రాంత గ్రంథ పాలకులు మస్తాన్ ఖాన్, వెంకటేశ్వరరావు, సిబ్బంది వై.ధనలక్ష్మి, జె.శంకర్ దుశ్శాలువాతో సత్కరించారు.

నిరసనలో పాల్గొన్న కార్మికులు, కమల. బోయి సత్యబాబు

రైల్వే కార్మికులకు పనులు కల్పించి న్యాయం చేయండి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే స్టేషన్లో పద్మావతి, రక్షక్ కాంట్రాక్ట్ సంస్థలు అక్రమంగా తొలగిం చిన పాత కార్మికుల ను వెంటనే పనిలోకి పెట్టించి న్యాయం చేయాలని రైల్వే ఉన్నతాధికారులను 50వ డివిజన్ సిపిఎం కార్పొరేట ర్ బోయి సత్య బాబు కోరారు. రైల్వే కార్మికులు మంగళవారం డిఆర్ఎం ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయి సత్యబాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ కార్మికులను అక్రమంగా, చట్ట విరుద్ధంగా పని నుండి కాంట్రాక్టర్లు ఆపేస్తే ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా రైల్వే ఉన్నతాధికారులు తగిన చర్యలను చేపట్టి కార్మికులకు న్యాయం చేసే అవకాశం ఉందని అన్నారు. కేవలం కాంట్రాక్టర్ తన లాభాల కోసం చట్టబద్ధంగా అడుగుతున్న కార్మికులను ఉద్దేశ పూర్వకంగానే పని నుండి ఆపారని, దీన్ని గమనించి రైల్వే అధికారులు త్వరితగతిన కార్మికులకు పని కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఏ.కమల, యూనియన్ కార్యదర్శి ఈవీ నారాయణ పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువపై సమీక్ష

ప్రజాశక్తి - గంపలగూడెం

స్థానిక ఐకెపి కార్యాలయంలో మంగళవారం జగనన్న పాలవెలుగుపై సమీక్ష నిర్వహించారు. సూడిగేద, లేక పాడి గేదెలను కొనుగోలు చేసుకునేందుకు ఆర్థిక వెసులుబాటు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ పైపి రెడ్డి రెడ్డి తెలిపారు. ఒక గేదకు రూ.17,750లు ఇస్తుండగా, ఇంకా అవసరమైన నగదును బ్యాంకు ద్వారా రుణం అందజేయనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఇందులో పాల ఉత్పత్తిని పెంచి అమూల్ కేంద్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని వివరించారు. దీనిద్వారా లబ్ధిదారులకు కుటుంబ పోషణ భారం కాకుండా ఉంటుం దన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు అభిలాష్, ఏ పి యం బాలమర్తి ఆనందరావు, సచివాలయ కార్యదర్శులు, వెటర్నరీ సిబ్బంది, ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

నగరంలో 'బ్రో' సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవల రిలీజ్ అయిన బ్రో మూవీ చిత్రం విజయోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరంలోని ఒక హోటల్లో తమ విజయోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా హీరో సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ....తన మామయ్య పవన్ కళ్యాణ్ పక్కన నటించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. బ్రో చిత్రం కథ వినగానే ఎప్పుడెప్పుడు చేస్తానా అని ఆత్రుతగా ఫీలయ్యానని... చిత్రంలో తన క్యారెక్టర్‌లో చనిపోయినప్పుడు నిజంగానే చనిపోయానా అని మూడు గంటల పాటు ఏడ్చానని తెలిపారు. ఎప్పుడు ఎప్పుడు చిరంజీవితో నటించే అవకాశం వస్తుందాని వేయికళ్లతో ఎదురు చూస్తున్నాననీ చెప్పారు. మల్టీస్టార్ చిత్రాలలో నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాననీ... మంచి కథ వస్తే కచ్చితంగా చేస్తాననీ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఒక షార్ట్ ఫిలిం చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15న ఆ షార్ట్ ఫిలిం రిలీజ్ చేయనున్నామనీ తెలిపారు. అనంతరం ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సాయి ధరమ్ తేజ్ సమాధానం ఇస్తూ.....అంబటి రాంబాబు మీద జోకులు వేసే ఉద్దేశంతో ఆ సీన్ తీయలేదనీ... సినిమాని సినిమాగానే చూడండనీ...సినిమాలకు రాజకీయాలకు ముడి పెట్టవద్దనీ కోరారు. తనకు రాజకీయ అనుభవం లేదన్నారు. తదనంతరం దర్శకుడు సముద్ర ఖని మాట్లాడుతూ....తనకు యాక్టింగ్ కన్నా దర్శకుడిగా రాణించడమే చాలా ఇష్టమని...తను పదహారేళ్లగా డైరెక్షన్ చేస్తున్నాననీ తెలిపారు. పవన్ కళ్యాణ్‌తో అందరూ సినిమాలు తీయాలనుకుంటారు.. కానీ తనకు టైం వచ్చింది కాబట్టి తీశాననీ అన్నారు...పవన్ కళ్యాణ్‌తో పది నిమిషాలు మాట్లాడితే ఆయన వ్యక్తిత్వం అర్థమయిందన్నారు. ఈ చిత్రం తీసేందుకు సాయిధరమ్ తేజ్ ఆరోగ్యం కోలుకొని త్వరగా రావాలని రెండు సంవత్సరాలు ఎదురు చూశాననీ ఆయన పేర్కొన్నారు... ఈ సమావేశంలో దర్శకుడు, కథానాయకుడుతో పాటు సహనటుడు అరుణ్, డిస్ట్రిబ్యూటర్ కుమార్ పవన్ కూడా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయి ధరమ్ తేజ్

కేసులను సత్వరమే పరిష్కరించాలి: డిసిపి

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక పోలీస్టేషన్‌ను డిసిపి విశాల్‌గున్ని ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్‌లను డిసిపి పరిశీలించి ఎస్.హెచ్.ఓ, సిఐ దుర్గారావుకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి.సి.పి. విశాల్ గున్ని మాట్లాడుతూ కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలని ఆదేశించారు. అవసరానికనుగుణంగా బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ డివిజన్ ఏ.సి.పి డా.బి.రవికిరణ్ , ఇన్‌స్పెక్టర్ ఎం.దుర్గారావు ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న డిసిపి

పంపులకు మరమ్మతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో పాడైన బోరింగులు రిపేర్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ పుండ్కర్‌కు మరియు జూలై 31న జరిగిన కౌన్సిల్లో సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రస్తావించారు. కమిషనర్ దష్టికి తీసుకు రావడం ద్వారా స్పందించిన సంబంధిత అధికారులు డివిజన్‌లోని దాస ఆంజనేయ వీధి, జడ పాపయ్య వీధి, జమాల్ వీధి, పరశు రామయ్య వీధి, మేకల వారి వీధి తదితర ప్రాంతాల్లో మంగళవారం సిబ్బంది బాగు చేయడం జరిగింది. 50 వడివిజన్ కార్పొరేటర్ డివిజన్ పర్యటనలో మంచినీటి సమస్యను ప్రజలు సక్రమంగా రావడం లేదని సర్కిల్-1 ఇ.ఇ నారాయణమూర్తికి ఇంజనీరింగ్ అధికారులకు తెలియపరిచిన నేపథ్యంలో సంబంధిత సిబ్బంది ప్రజల యొక్క ఫిర్యాదులను తెలుసుకొని మంచినీరు సక్రమంగా వచ్చే విధంగా పొల్యూషన్ నివారించే చర్యలు చేపడతామని తెలియచేసినట్లు కార్పొరేటర్ సత్యబాబు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బోయి సత్యబాబు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. కార్పొరేట ర్‌తో పాటు ఏ శ్రీనివాస్, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పంపుల మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్న సత్యబాబు

జాయింట్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు మంగళవారం ఆయన ఛాంబర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా డిపి ఆర్‌వో ఎస్.వి. మోహనరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ వి.వి.ప్రసాద్ జాయింట్ కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్వర్టెడ్ లెన్స్‌ను ఆవిష్కరించిన రేబాన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇన్వర్టెడ్ లెన్స్ రివర్స్‌తో రేబాన్ సరికొత్త గ్లాస్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఫ్రాన్సిస్కో తెలిపారు. ఎం.జి.రోడ్డులోని రేబాన్ షోరూమ్ నందు సరికొత్త గ్లాస్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగు యూనిసెక్ సన్ గ్లాస్ స్టైల్స్ అసాధ్యమైన కొత్త లెన్స్‌తో తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆధునాతన ఇంజనీరింగ్ సామర్థ్యంతో దీనికి తీసుకువచ్చారని, ప్రతి ఒక్కరినీ నచ్చే విధంగా ఎప్పటికపుడు నూతనత్వంగా కళ్లజోళ్లను తీసుకువస్తున్నామని తెలిపారు కళ్లజోళ్ల బ్రాండ్‌లో తాము నెంబర్‌వన్‌గా ఉన్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా మెరుగైన గ్లాసెస్‌ను తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

నేడు నాలుగులైన్ల రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రవాణా సౌకర్యం మెరుగు పరచడానికి రోడ్ల అభివద్ధిలో భాగంగా జగ్గయ్యపేట పట్టణ ప్రాంతం నుండి చిల్లకల్లు వరకు సుమారు 4.5 కిలోమీటర్ల దూరం 14 కోట్ల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయ భాను కృషితో ఫోర్ లైన్స్ రోడ్డుని ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు ప్రారంభోత్సవానికి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా), యన్.టి.ఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి తానేటి వనితలు పాల్గొంటున్నట్లు సమాచారం.

ఖాతాదారుల సేవలో ఐడిబిఐ బ్యాంకు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడబంలో ఐడీబీఐ బ్యాంకు ముందంజలో ఉందని బ్యాంకు సీఈవో రాకేష్ శర్మ తెలిపారు. ఈసందర్భంగా బ్యాంకు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవలను అందిస్తుందని తెలియచేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంకు డివిడెంట్ రు. 488.98 కోట్లు ప్రభుత్వానికి అందచేసినట్లు తెలిపారు.

పలుచోట్ల శాంతి ర్యాలీలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న మారణకాండ హింసకు నిరసనగా జగ్గయ్యపేట పట్టణ, నియోజకవర్గ ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో మంగళవారం 2 వేల మందితో క్రైస్తవులు శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో మహిళలపై ఇటువంటి దుర్మార్గమైన చర్యలను ఖండించి, మణిపూర్‌లో క్రైస్తవులకు వెంటనే భద్రత కల్పించాలని, చర్చిలపై దాడులను ఆపివేయాలని, సేవ్ మణిపూర్, సేవ్ ఇండియా, సేవ్ ఉమెన్ అనే నినాదాలతో శాంతియుత రాలీ నిర్వహించారు. శాంతి ర్యాలీకి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు వేరువేరుగా పాల్గొని క్రైస్తవులకు సంఘీభావం తెలిపారు. జగ్గయ్యపేట పట్టణ, నియోజకవర్గస్థాయిలో ఐక్య పాస్టర్ ఫెలోషిప్ సంఘాల ఆధ్వర్యంలో అనేక గ్రామాల నుండి పాస్టర్స్, విశ్వాసులు కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద సంఖ్యలో ర్యాలీగా ఆమోద వర్షిప్ సెంటర్ (ఆటోనగర్)నుండి ప్రారంభమై ఎస్.జి.ఎస్ కాలేజి, ఎన్టీఆర్ సర్కిల్, ముత్యాల రోడ్, పాత గడ్డ, విలియంపేట, క్రిస్టియన్ పేట మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో మండల తాసిల్దార కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో జగ్గయ్యపేట నియోజకవర్గ, మండల మరియు పట్టణ ఐక్య పాస్టర్ ఫెల్లోషిప్ పాస్టర్ ప్రభుదాస్, తదితర పాస్టర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మైలవరం : సభ్య సమాజం సిగ్గుపడేలా మణిపూర్‌లో మహిళలపై జరిగిన దమనకాండను నిరసిస్తూ మంగళవారం క్రైస్తవ సంఘాల ఐక్య సమాఖ్య ఆధ్వర్యంలో మైలవరంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘం పెద్దలు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందని తద్వారా దేశంలో అశాంతిని సష్టిస్తుందని అన్నారు. ఏ మతం చెప్పినా అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని చెబుతున్నారని అందుకు విరుద్ధంగా బిజెపి భావాలు ఉన్నాయన్నారు. మోడీ మౌనంగా ఉండటానికి కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు పాస్టర్లు

మైలవరంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.